

14న కాకినాడలో జాబ్ మేళా

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

వికాస ఆధ్వర్యంలో ఈ నెల 14న హెచ్‌సిఎల్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు వికాస పీడీ కరణం లచ్చారావు తెలిపారు. ఈ ఉద్యోగానికి ఇంటర్ 2021, 2022లో ఉత్తీర్ణులై 60 శాతం పైబడి మార్కులు కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. వీరికి ఒక సంవత్సరం ట్రైనింగ్ ఉంటుందని, ఆరు నెలల్లో ట్రైనింగ్‌లో నెలకు రూ.10,000 స్టయిఫండ్ ఇవ్వనున్నారు. ట్రైనింగ్ అనంతరం సంవత్సరానికి రూ.1.7 నుంచి రూ.2.2 లక్షల వరకూ జీతం ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 14 వ తేదీ సోమవారం వికాస కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ వద్ద ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్స్ జెరాక్స్‌తో హాజరవ్వాలని ఆయన తెలిపారు.

మోడీ పర్యటనపై సిపిఎం నిరసన

ఆంధ్రప్రదేశ్‌కు అన్ని విధాలా మోసం చేసిన ప్రధాని మోడీ విశాఖ పర్యటనకు వ్యతిరేకంగా మోడీ గోబ్యాక్ అంటు సిపిఎం, కరణం ప్రజా సంఘాల ఆధ్వర్యాన పలుచోట్ల శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

సామర్లకోట సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రైల్వే గేటు దగ్గర గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కరణం ప్రసాదరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖా కార్యదర్శి కరణం శ్రీనివాస్, నాయకులు కరణం గోవింద్ రాజు, పి.వీరబాబు, బాలం హరిబాబు, కొత్తూరి తులసి దాస్, కరణం రామకృష్ణ, బర్ల గోపాల్, తుంపాల శ్రీనివాస్, మహేష్, నాగబాబు, చల్లా సతీష్ తదితరులు పాల్గొన్నారు. **పెద్దాపురం** మోడీ విశాఖ పర్యటనను వ్యతిరేకిస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ రోడ్డులోని దైవీ మార్కెట్ సెంటర్, ఆంజనేయ స్వామి గుడి సెంటర్లలో నల్ల జెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు, డి.క్రాంతి కుమార్ ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కేదారి నాగు, డి.కృష్ణ, కె.అప్పన్న, కాటమరాజు, సత్తిబాబు, పెంటయ్య, సత్యనారాయణ, సత్యవతి, విశ్వనాథం, వీర్రాజు, హనుమంతు, రమేష్, మరిడియ్య, చింతల సత్యనారాయణ, తైనాల శ్రీను తదితరులు పాల్గొన్నారు. **ఏలేశ్వరం** ఏలేశ్వరంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి ఎర్నపాటి అర్జునరావు, సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు, సిపిఐ నాయకులు కట్టా సత్యనారాయణ, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కుప్పుల నాగభూషణం, పిల్ల రాంబాబు, మసకపల్లి ధన బాబు, బత్తుల రాంబాబు పెదపాటి గురవయమ్మ పాల్గొన్నారు. **కాకినాడ కార్పొరేషన్** పిసిసి ప్రధాన కార్యదర్శులు నురుకుర్తి వెంకటేశ్వరరావు, ఆకుల వెంకటరమణ, సిటీ అధ్యక్షుడు దాట్ల గాంధీ రాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సత్తి అప్పనాయుడు, గోవింద్ రావు, రాజు, మోహన్‌రావు, పెదబాబు పాల్గొన్నారు.



పెద్దాపురంలో..



సామర్లకోటలో..



ఏలేశ్వరంలో..

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

రైతుల నుండి చేపట్టిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ కృతికాశుక్లా ఆదేశించారు. సామర్లకోట మండలం వేట్లపాలెంలో శుక్రవారం సుమారు 2 గంటలపాటు కలెక్టర్ పర్యటించారు. తొలుత వేట్లపాలెం ఆర్‌బికెలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు తీరును, రైతు శాంపిల్స్‌ను తేమ శాతం ఎలా పరిశీలిస్తున్నారో కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆర్‌బికెలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రం రికార్డులు, ధాన్యం సంచులను పరిశీలించారు. తదుపరి వేట్లపాలెం కెనాల్‌రోడ్డులో ఉన్న ఆదిలక్ష్మి రైస్ మిల్లులో రైతుల నుండి కొనుగోలు చేస్తున్న ధాన్యం నాణ్యతపై మిల్లర్ ప్రతినిధితో ఆరా తీశారు. కొంచెం పొల్లు వస్తోందని మిల్లరు చెప్పగా, అటువంటిది ఏమీ లేదని నాణ్యంగా తేమ శాతం పరీక్షించి సిబ్బంది ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం సామర్లకోట గోదావరి కాల్వ వెంబడి రైతుల పొలాల్లోకి వెళ్లి ధాన్యం మసూళ్లను పరిశీలించి, ధాన్యం కొనుగోళ్లపై రైతులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా రైతులు మాసిన కామరాజు, కె.గోపాలం, పాలకుర్తి రాంబాబు తదితరులతో కలెక్టర్ ధాన్యం తేమ శాతం పరిశీలన కొనుగోళ్లపై ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలను, రైసు మిల్లును పరిశీలించి చివరిగా రైతులతో పొలాల్లో సమావేశమై మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియా, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ పుష్పామణి, వ్యవసాయ శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ విజయకుమార్, కాకినాడ డివిజేఓ పాటంశెట్టి నారాయణమూర్తి, వ్యవసాయాధికారి పి.పవిత్ర, తహశీల్దారు లక్ష్మీనరస కుమారి, ఎంపిడిఒ జె.శ్రీలలిత, ఆర్‌ఐ రాజేష్, విఆర్‌ఒలు మామిడాల కామరాజు, కెవివిఎస్ మూర్తి పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఆదిత్యలో నేడు ఈదా ఫౌండేషన్ అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో బలవన్మరణాలు లేని భారతావని కోసం స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు జరగనుందనిఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు తోటకూర సాయి రామకృష్ణ తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఈదా శామ్యూల్ రెడ్డి ఆధ్వర్యాన నిర్వహించే ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా మాజీ ఎంఎల్‌సి, ఎంఎల్ఎ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ కర్రి రామారెడ్డి, జిల్లా సూపరింటెండెంట్ ఎస్.రాజారావు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. టీచర్లకు ట్రెండ్ పేరుతో అవగాహన సదస్సు నిర్వహించి, అనంతరం ఉభయ గోదావరి జిల్లాల నుండి సుమారు 100 మంది ఉపాధ్యాయులను గురు స్పందన అవార్డుతో సత్కరించనున్నట్లు కార్యదర్శి ప్రసాద్ తెలిపారు.

జెవివి రాష్ట్ర ప్లీనరీకి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-కాకినాడ

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర స్థాయి 17వ ప్లీనరీ సమావేశాలకు కాకినాడ సిద్ధమైంది. సమావేశాలు జయప్రదం కావాలని ఆహ్వాన సంఘ అధ్యక్షుడు ఎంఎల్‌సి ఐవి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. శుక్రవారం స్థానిక జెఎన్‌టియుకె అలుమ్ని ఆడిటోరియం వద్ద సమావేశాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. నగరంలో ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, విద్యా వేత్తలు ఈ సమావేశాలకు హాజరవుతారని జెవివి రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్, ఉపాధ్యక్షులు కె.త్రిమూర్తులు, తేజశ్రీదేవి తెలిపారు. ఈ ఏర్పాట్లలో కెఎంఎంఆర్ ప్రసాద్, వి.శ్రీరామారావు, జిఎస్‌హెచ్‌పి.వర్మ, శ్రీనివాస్, ఎం.సుబ్బారావు, ఈశ్వరరావు, సరస్వతి పాల్గొన్నారు.

ఆశా వర్కర్లపై వేధింపులు ఆపాలి

ప్రజాశక్తి-కాకినాడ

ఆశా వర్కర్లపై వైద్య ఆరోగ్యశాఖ అధికారుల వేధింపులు ఆపాలని ఆశా వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చంద్రమళ్ల పద్మ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాకినాడ జిల్లాకు సంబంధించిన డిపిఎంయు డాక్టర్ శ్రీనివాస్ అర్బన్ ఆశా వర్కర్లను బ్యాంకు స్టేట్మెంట్లు తీసుకురావాలని తరచూ వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. కొంతమంది ఆశా వర్కర్లను తీసివేస్తానంటూ నిరంతరం భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా 25 మంది ఆశా వర్కర్లు కోవిడ్ కాలంలో ప్రజలకు సేవలు అందిస్తూ కోవిడ్ సోకి కొంతమంది, అనారోగ్య కారణాల వల్ల మరికొంతమంది మరణించారని గుర్తు చేశారు. వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని పలుమార్లు ఆందోళన చేపట్టి వినతిపత్రాలు ఇచ్చామని చెప్పారు. అయినా పట్టించుకోని ఇడిపి ఎంయు డాక్టర్ శ్రీనివాస్ తన స్వప్రయోజనాల కోసం ఆశా వర్కర్లను వేధించడం మానుకోవాలని హితవు పలికారు. వేధింపులు ఇలాగే కొనసాగితే పోరాటాన్ని ఉధృతం చేస్తామని పద్మ హెచ్చరించారు.

ఉత్సాహంగా కౌశల్ క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ జిల్లాలో నవంబర్ 10, 11 తేదీల్లో పాఠశాల స్థాయి కౌశల్ క్విజ్ పోటీలు ఘనంగా నిర్వహించినట్టు జరిగిందని కౌశల్ జిల్లా సమన్వయకర్త ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. పాఠశాల స్థాయి క్విజ్ పోటీల్లో జిల్లాలో 204 పాఠశాల నుంచి 4,365 మంది 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారన్నారు. వీటి నుంచి జిల్లా పోటీలకు 36 టీములను ఎంపిక చేస్తామన్నారు. పోటీలను ఈ నెల 26న పిఎస్ మున్సిపల్ బాలికోన్నత పాఠశాల, సాలిపేటలో నిర్వహిస్తామని వెంకటేశ్వరరావు తెలిపారు.

తల్లడిల్లిన జె.కొత్తూరు

పశ్చిమలో ముగ్గురు జిల్లా యువకుల మరణం

ప్రజాశక్తి-జగ్గంపేట



ప్రసాద్



సత్య



శివ

పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో గురువారం సాయంత్రం చోటు చేసుకున్న బాణాసంచా ఫ్యాక్టరీ అగ్ని ప్రమాదంలో జగ్గంపేట మండలం జె.కొత్తూరుకు చెందిన ముగ్గురు యువకులు సజీవదహనమయ్యారు. దీంతో గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. దూల వీర వెంకట సత్యనారాయణ ఐటిఐ చదువుతున్నాడు. ఇల్లు గడవడం కోసం తాడేపల్లిగూడెం ఫైర్ ఫ్యాక్టరీలో పని చేస్తున్నాడు. దెయ్యాల శివ తల్లిదండ్రులకు అందువచ్చిన సమయంలో ఈ ప్రమాదం జరిగినట్టు తల్లిదండ్రులు వాపోతున్నారు. యాళ్ల ప్రసాద్ తల్లి శ్రీదేవి ఏడుస్తున్న తీరు పలువురును కంటనీరు పెట్టించింది. జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు మృతుల స్వగ్రామమైన జె.కొత్తూరు గ్రామానికి చేరుకుని మృతుల కుటుంబాలను ఓదార్చారు. వారికి ప్రభుత్వం వైపు నుంచి ఆర్థిక సాయంతో పాటు వారి కుటుంబాలను ఆదునేందుకు అన్ని విధాలా సహకరిస్తానని హామీ ఇచ్చారు.

మౌలానాకు ఘన నివాళి

భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 135వ జయంతి వేడుకలను శుక్రవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాల్‌లోఎంపీ వంగా గీత, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలాక్కియ, కాకినాడ అర్బన్ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, అధికారులు, ముస్లిం మతపెద్దలుమౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీ సునీల్ కుమార్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ బషీరుద్దీన్, జార్జ్ బాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు. **కాకినాడ కార్పొరేషన్** జిల్లా పోలీసు కార్యాలయంలో భారత రత్న అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ఎం.అంబికాప్రసాద్, ఇన్‌స్పెక్టర్స్ బి.నాగేశ్వరనాయక్, పి.వెంకటఅప్పారావు పాల్గొన్నారు.



కాకినాడలో..

స్థానిక యుటిఎఫ్ భవన్‌లో ఖిద్మత్ కమిటీ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు హాసన్ షరీఫ్ ఆధ్వర్యాన నివాళులర్పించారు. అయితాబత్తుల రామేశ్వరరావు, షేక్ చిష్టి, హుస్సేన్ సభ్యులు, మొహిద్దీన్, నసీరుద్దీన్, జమాత్ ఇస్లాం సభ్యులు సాదిక్ హుస్సేన్, కాశి బాలయ్య, మహ్మద్ కాలేషా పాల్గొన్నారు. **సామర్లకోట రూరల్‌లో** అబుల్ కలామ్ చిత్రపటానికి సామర్లకోట ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **పెద్దాపురం** నవోదయ విద్యాలయలో ప్రిన్సిపల్ కె.రామిరెడ్డి ఆధ్వర్యంలో అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఉపాధ్యాయులు ఎన్.నూకరాజు, టి.త్రిమూర్తులు, వి.రమణ, మహేశ్వరి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలని ధర్నా

ప్రజాశక్తి-సామర్లకోట

రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని పెద్దాపురం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప డిమాండ్ చేశారు. ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలంటూ శుక్రవారం టిడిపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. స్థానిక రైల్వే గేటు సమీపంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా రైల్వే వంతెన వద్దకు చేరుకొని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ చినరాజప్ప మాట్లాడుతూ సిఎం వైఎస్.జగన్ ప్రభుత్వ హయాంలో రైతన్నలు దగా పడుతున్నారని, పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేక మరోపక్క చేతికొచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతోందన్నారు. ఏదో రూపేణా ధాన్యాన్ని కొనుగోలు చేసిన డబ్బులు మాత్రం బకాయిలు పెడుతూ రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని అన్నారు. రైతుల పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరించి ప్రభుత్వమే కొనుగోలు చేసి వెంటనే ఆ డబ్బులను రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. సుమారు అరగంట పాటు రైల్వే మంత్రి వద్ద ధర్నా చేయడంతో భారీ స్థాయిలో బస్సులు లారీలు ద్విచక్ర వాహనదారులతో భారీగా ట్రాఫిక్ జామ్ అవడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. కంటే బాబు, పాలకుర్తి శ్రీనుబాబు, తోటకూర శ్రీనివాస్, గుమ్మళ్ల రామకష్ణ, ఎలిసెట్టి నాని, పాలకుర్తి వీర భవన్ నారాయణ, కొత్త వెంకట శ్రీనివాస్, పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, రాజా సూరిబాబు రాజు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న టిడిపి నేతలు, రైతులు

అట్టడుగు వర్గాల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

ఎస్‌సి, ఎస్‌టి, బిసి అట్టడుగు వర్గాల ప్రజల అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలని సంక్షేమ బోర్డు సభ్యుడు టి.నరసింహ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ విధానగౌతమి హాల్లో జెసి ఎస్.ఇలాక్కియ, అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డిఆర్‌ఒ కె.శ్రీధర్‌రెడ్డి, వెనుకబడిన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పి.వీరన్నతో కలిసి ఆయన సమీక్షించారు. విద్యార్థుల బోధన ప్రణాళికలో చేర్చాల్సిన అంశాలపై ఉపాధ్యాయులకు పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని వీటిని విముక్త, అర్ధ సంచార, సంచార జాతుల ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా చేయడం ద్వారా వారు సమాజానికి దూరంగా ఉండిపోకుండా, వివక్షకు గురికాకుండా అన్ని విధాలా అభివద్ధి చెందేందుకు అవకాశముంటుందన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ఎస్‌సి, ఎస్‌టి, బిసి వర్గాల్లోని అట్టడుగు ఉప వర్గాల ప్రజల వివరాలతో నివేదికను అందించే అవకాశాన్ని ప్రధానమంత్రి తమకు ఇచ్చినందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ నివేదికల ఆధారంగా ఇంకా కొత్తగా అవసరం మేరకు పథకాలను, కార్యక్రమాలను రూపొందించవచ్చన్నారు. ఈ పథకంపై ఆయా వర్గాల ప్రజలకు అవగాహన కల్పించాలని నరసింహ సూచించారు. జెడి జె.రంగలక్ష్మీదేవి, డిఇఒ డి.సుభద్ర పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలోని రామారావుపేట, దర్గానగర్ ప్రాంతాల్లో రూ.28 లక్షల వ్యయంతో నిర్మించే అభివృద్ధి పనులకు శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ ఆదినారాయణ రావు, అసిస్టెంట్ ఇంజనీర్ కష్ణ జీవ ప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్లు యండమూరి విజయలక్ష్మి, తాటికొండ వెంకటలక్ష్మి, కౌన్సిల్ కో ఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, రఫీ, వైసిపి నాయకులు బొడ్డు ప్రకాష్, సిద్ధి బాబ్జి, చింతా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం


అజాదికా అమృతోత్సవంలో భాగంగా వినియోగ దారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం బిజె.రవీంద్ర అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి విద్యార్థులకు వినియోగదారుల చట్టాలపై, హక్కులపై వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఎం.భాస్కరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాకినాడ సెజ్‌లో స్వచ్ఛతా పఖ్వాడా

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

స్వచ్ఛతా పఖ్వాడాలో భాగంగా కాకినాడ సెజ్‌లో శుక్రవారం వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గరుడ సీతారామయ్య, కాకినాడ సెజ్ ప్రాజెక్ట్ హెడ్ పాల్గొని తన బృందంతో మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాన్ని ఉద్యోగులకు వివరించారు. ఈ పఖ్వాడా సందర్భంగా, కాకినాడ సెజ్, దాని పరిధిలోని ఎవి.నగరం, సెజ్ పరిసర గ్రామాల్లో పరిశుభ్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, డాక్టర్ కె.మౌనిక రెడ్డి, డాక్టర్ కె.అంకిత ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందచేశారు.

కార్టూ'నిజం'





లోకేష్‌తో చర్చిస్తున్న బాబి తదితరులు

నారా లోకేష్‌తో బాబి భేటీ

ప్రజాశక్తి-తాళ్లరేవు

మండలంలోని పి.మల్లవరం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు, ముమ్మిడివరం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు ధూళిపూడి వెంకటరమణ(బాబి), పలువురు పార్టీ సభ్యులు శుక్రవారం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విజయవాడలోని లోకేష్ స్వగహంలో రానున్న 2024లో పార్టీ అధికారంలో రావడానికి తీసుకోవాల్సిన చర్యలపైలోకేష్‌తో చర్చించినట్లు బాబీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి రవికుమార్, గుబ్బల ఈశ్వర్ ప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

పరిశ్రమలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులకు చిన్న మధ్య తరహా పరిశ్రమల గురించి వ్యవస్థాపకత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సదస్సులో ఎంఎస్‌ఎంఇ విశాఖపట్నం అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీను అప్పికొండ క్వాయర్ బోర్డు మేనేజర్ ఎస్.వెంకటరమణ, స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ జి.సుధాకర్, క్వాయర్ సంస్థ వ్యవస్థాపకుడు ఎం.వెంకటేశ్వరరావు పాల్గొని పలు అంశాలను వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఆవశ్యకత, వాటిలో ఉపాధి అవకాశాలు ప్రభుత్వం ద్వారా అందించే తోడ్పాటు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ ఆసక్తి సామర్థ్యాలను బట్టి వ్యక్తిగతంగా లేదా ఇద్దరు లేదా అంతకు ఎక్కువ మందితో కూడా పరిశ్రమలను నెలకొల్పి మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, డీన్ జెడి.వెంకటేష్, వి.సునీత, కె.శ్రీనివాస్, డి.మహేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఆప్ నేతలు

హోదా ఇవ్వని ప్రధాని ఎలా వస్తారు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా హామీని మరిచి పర్యటనకు ఎలా రాగలుగుతున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ నరాల శివ ప్రశ్నించారు. శుక్రవారం నిర్వహించిన కాకినాడ జిల్లా కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తక్షణం రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని, తక్షణం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీపరం కాకుండా తిరిగి ప్రభుత్వ రంగ గనులను కేటాయించి ప్రభుత్వమే నిర్వహించాలని, విశాఖ ప్రత్యేక రైల్వే జోన్ తక్షణం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిటీ కోఆర్డినేటర్ వంగపండు కృష్ణమూర్తి, కె.మహాలక్ష్మి, గ్రంధి నాగేశ్వరావు, నరాల తులసి, అచ్యుతరామరాజు, బి.జోగేశ్వరరావు పాల్గొన్నారు.

విజ్ఞాన జ్యోతిలో ఆటల పోటీలు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

యర్రవరం విజ్ఞానజ్యోతి కళాశాలలో విద్యార్థినులు వివిధ క్రీడల్లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ తిబిరిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లో రాణించిన విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలతో పాటు ఆరోగ్యం పెంపొందుతుందన్నారు. తమ కళాశాల ఆవరణలో రానున్న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని కబడ్డీ, కోకో, క్రికెట్, మ్యూజికల్ చైర్ రన్నింగ్ పోటీలు రెండు రోజులుగా నిర్వహిస్తున్నామన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బాలల దినోత్సవం రోజున బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ చిట్టా భద్రలక్ష్మి, కరస్పాండెంట్ నాగేశ్వరరావు, క్యాంపస్ ఇన్‌ఛార్జి ఎం.రమేష్, కొల్లా శ్రీనివాస్ ఉన్నారు.

ఎస్.అగ్రహారంలో గడప గడపకూ..

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని ఎస్ అగ్రహారం గ్రామంలో ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీల అమలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమని తెలిపారు. సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం.గోవింద్, సర్పంచ్ ఎస్.శ్రీనివాస్, వైసిపి మండల అధ్యక్షులు శ్రీను

జి.రాగంపేటలో విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

రెండు రోజుల సామాజిక శిక్షణలో భాగంగా తిరుపతి పద్మావతి విశ్వ విద్యాలయానికి చెందిన విద్యార్థులు ఫీల్డ్ విజిట్‌లో భాగంగా శుక్రవారం పెద్దాపురం మండలం జి.రాగంపేటలో సామర్లకోట విస్తరణ శిక్షణా కేంద్రం ప్యాకల్టీలతో కలసి పర్యటించారు. సోషల్, ఎకానమికల్, నవరత్నాల పథకాలు, ఫలితాలపై సర్వే చేపట్టారు. ఎస్‌డబ్ల్యూపిసి విధానం, సచివాలయం సిటిజెన్ చార్టరు, గ్రామంలో అందుతున్న సేవలు, భూ గర్భ జలాలు, గ్రామానికి సరఫరా చేసే విధానాన్ని విస్తరణ శిక్షణ కేంద్రం ప్యాకల్టీలు శ్రీదేవి, నిహారిక, ఎంఎస్ఎన్ రెడ్డి వివరించారు. గ్రామంలో ఇంటింటా సోషల్, ఎకానమికల్ సర్వేను చేపట్టారు.



16న వాహనాల వేలం

ప్రజాశక్తి-కాజులూరు

సీజ్ చేసిన వాహనాలకు ఈ నెల 16న వేలం నిర్వహిస్తున్నట్టు ఎస్ఇబి సిఐ జె.వెంకట భవాని తెలిపారు. సారా రవాణా, పన్ను చెల్లించని మద్యం బాటిళ్ల అక్రమ రవాణాలో ఉపయోగించిన 22 వాహనాలను కాకినాడ అసిస్టెంట్ రిజర్వు పేరెడ్ గ్రౌండ్లో ఉదయం పది గంటలకు వేలం వేస్తున్నట్టు తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ఆధార్ కార్డు తీసుకురావాలన్నారు.


రైతులతో చర్చిస్తున్న దవులూరి దొరబాబు

సమస్యల పరిష్కారానికి 'పల్లె నిద్ర'


ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

గ్రామంలో రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎపి స్టేట్ హౌసింగు కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు చెప్పారు. ఉండూరులో శుక్రవారం నిర్వహించిన పల్లె నిద్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, రైతులు చెప్పిన సమస్యలను ఆయా శాఖల అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారానికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, గ్రామ సర్పంచ్ సత్యాడి ధనలక్ష్మి, ఉప సర్పంచ్ కొప్పిరెడ్డి రాధాకృష్ణ, వైసిపి మండల అధ్యక్షులు తాటికొండ అచ్చిరాజు (బాబ్జి), పలువురు మున్సిపల్ కౌన్సిలర్‌లు, వైసిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవరత్నాలు ప్రజలకు అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ సిటీ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి శుక్రవారం 10వ డివిజన్ దుమ్ములపేటలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తికుమార్, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, అధికారులు, మాజీ కార్పొరేటర్లతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లారు. మూడున్నరేళ్ల ప్రభుత్వ పాలనలో అమలు చేసిన నవరత్న పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ అక్కడే ఉన్న అధికారుల ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలకసంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిఇ మాధవి, వాసుపల్లి కృష్ణ, గద్దేపల్లి దాసు, తిరిది జగన్నాథం, రాంబాబు, ఎరుపల్లి సీతారామ్ పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 14 నుంచి 20 వ తేదీ వరకు జరిగే జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్‌ను శుక్రవారం వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు, కౌన్సిల్ కోఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు మాట్లాడుతూ ఈ ఉత్సవాలను 14న మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు ప్రారంభిస్తారని, ప్రారంభ సభలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు పాల్గొంటారన్నారు. 16న గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ సభ, 17న కవి సమ్మేళనం, 18న విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు,19న మహిళా దినోత్సవం, 20న జరిగే ముగింపు సభలో విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సహకారంతోనే మెరుగైన పారిశుధ్యం

ప్రజాశక్తి-కాకినాడ కార్పొరేషన్

మెరుగైన పారిశుధ్య నిర్వహణలో ప్రజల సహకారం ఉంటేనే ఆశించిన ఫలితాలు సాధ్యమని అదనపు కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఐదో సర్కిల్ 16, 19 డివిజన్‌లో గోళీలపేటలో పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తడి- పొడి చెత్త సేకరణ తీరును పరిశీలించారు. చెత్తను విభజించి ఇచ్చేందుకు వీలుగా మూడు డస్ట్ బిన్లను సమకూర్చామని, చెత్తను విడివిడిగా వాటిల్లోనే వేయాలని సూచించారు. అవగాహనా లేమి వల్ల అక్కడక్కడా చెత్తను కలిపి ఇవ్వడం, రోడ్లపై వేయడం, మరి కొంతమంది డ్రైనేజీల్లో వేస్తున్నారన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు.

'టిడిపి బలోపేతానికి కృషి చేయండి'

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

టిడిపి బలోపేతానికి కృషి చేయాలని పలువురు పిలుపు ఇచ్చారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం నేతలతో సమావేశం నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తణుకు మాజీ ఎంఎల్‌ఎ అరిమిల్లి రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ నియోజకవర్గం నాయకులకు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడిపించే నాయకుడు చంద్రబాబు మాత్రమేనన్నారు.

కోరంగి ఫార్మసీలో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని కోరంగి ఫార్మసీ కళాశాలలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయ సేవా దినోత్సవాల్లో భాగంగా జిల్లా జడ్జి పి.కమలాదేవి ఆదేశాల మేరకు సీనియర్ న్యాయవాది డాక్టర్ వైడి.వసంత ఆధ్వర్యంలో కళాశాల నుంచి కోరంగి పోలీస్ స్టేషన్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ పి.కనకరాజు, డైరెక్టర్ చిట్టూరి కలికిమూర్తి, ప్రిన్సిపల్ బి.భవాని, ఎఒ మాల సిబ్బంది పాల్గొన్నారు.



కళాశాల విద్యార్థుల న్యాయ విజ్ఞాన ర్యాలీ

స్వమిత్వా సర్వేపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-పెదపూడి

గ్రామాల్లో రోడ్లు, వీధులు, గృహాలు మొదలగు వాటిని డ్రోన్ కెమెరాతో చేస్తున్న స్వమిత్వా సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఇఒపిఆర్‌డి కర్రి హరికృష్ణ సత్యరెడ్డి తెలిపారు. కాండ్రేగులలో శుక్రవారం సచివాలయ కార్యదర్శులు చేస్తున్న స్వమిత్వా సర్వేను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వందేళ్ల క్రితం చేపట్టిన సర్వేను మరల కేంద్ర ప్రభుత్వం సర్వే చేస్తోందన్నారు. సర్వే అధికారులు సకాలంలో నిబంధనలు ప్రకారం సర్వేను పూర్తి చేయాలన్నారు. ఏమైనా సూచనలు, సలహాలకు తమను సంప్రదించాలన్నారు. సచివాలయం కార్యదర్శి లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

రక్షణ కల్పించాలని వైసిపి నేత ఫిర్యాదు

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

తనకు ప్రాణహాని ఉంది రక్షణ కల్పించాలని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గంగా భవాని భర్త, వైసిపి నేత గవర నాగేశ్వరరావు శుక్రవారం పోలీసులను ఆశ్రయించారు. గురువారం కొత్తపల్లిలో విశ్రాంతి భవనం ప్రారంభం అనంతరం మాదిరెడ్డి దొరబాబుతో తనకు వివాదం నెలకొందని, ఈ వివాదంలో తనకు మద్దతుగా ఉన్నందుకు కొత్తపల్లి గ్రామానికి చెందిన గింజల శ్రీనుపై ఉప్పాడ పాత పంచాయతీ ఆవరణలో ఐదుగురు దాడికి పాల్పడ్డారని, పైగా తన సోదరుడైన రాంబాబుకు దొరబాబు ఫోన్ చేసి బెదిరించినట్టు తెలిపారు.

పెద్దాపురంలో ప్రత్యేక పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం 28వ వార్డు పరిధిలో శుక్రవారం ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించినట్లు సానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదు రాజు తెలిపారు. సానిటరీ మేస్త్రీల ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బంది అందరూ ఈ వార్డు పరిధిలోని అన్ని వీధుల్లో సంపూర్ణ పారిశుధ్య పనులు నిర్వహించారన్నారు. రోడ్లను పరిశుభ్రం చేయడమే కాక అన్ని డ్రైన్లనూ పరిశుభ్రం చేశారన్నారు. ఈ పనులను ఆ వార్డు కౌన్సిలర్ పప్పుల దుర్గ పరిశీలించారన్నారు.


క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

క్రీడల్లో సెయింట్ జోసెఫ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తాళ్లరేవు

నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సెయింట్ జోసెఫ్ హైస్కూల్ కరస్పాండెంట్ మేరీ గ్రేస్ అభినందించారు. ఇటీవల ముమ్మిడివరంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి అండర్ 14, అండర్ 17 బాలుర, బాలికల విభాగంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో షటిల్ బ్యాట్మంటన్‌లో జి.అఖిల్, పిస్.శ్యామలా అపూర్వ, ఖోఖోలో పి.భవిష్య అమత, ప్రేమ్ కుమార్, వాలీబాల్‌లో ఎస్.అభినవ వివేక్, పి.శ్రీవల్లి వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచి జిల్లా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అరుణ, వ్యాయామ ఉపాధ్యాయులు సూర్యపాల్, ఉపాధ్యాయులు శ్యామల, మేరీరోజ్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జలజీవన్ మిషన్‌లో రూ.కోటీ 13 లక్షలతో నిర్మించనున్న ఇంటింటికీ కుళాయి పథకానికి రక్షావారి పేటలో శంకుస్థాపన చేశారు. సిహెచ్‌సికి సంబంధించి బిసి హాస్టల్‌లో డెంగ్యూ వార్డు పక్కన ఏర్పాటు చేసిన బ్లడ్ స్టోరేజ్ బ్యాంకును ఎంఎల్‌ఎ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన గడప గడపకూ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి అరుణ, సుహాసినీదేవి, రెడ్డి బాబు, ఎంపిటిసి రచ్చ ముత్యాలు, చిట్టూరి లలిత పద్మ, నంది కోళ్ల శ్రీదేవి, ఎంపిపి రాయుడు సునీత, జెడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, కుడుపూడి శివన్నారాయణ పాల్గొన్నారు.

రోగులకు పాలు, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-ఏలేశ్వరం

విశ్రాంత ఉపాధ్యాయుడు ఉద్దగిరి సోమరాజు తన తండ్రి జ్ఞాపకార్థం శుక్రవారం ఏలేశ్వరం ఆసుపత్రిలోని 60 మంది రోగులకు పాలు పండ్లు రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి జిఎస్‌ఎస్‌కె.శైలజ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎడివి.ప్రసాద్, తూమురౌతు గురవయ్య, గంప శరణ్, ఉడతల రమణారావు వైద్య సిబ్బంది ఉన్నారు.

నేరాలు ఘోరాలు


మృతదేహాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

క్వారీల తవ్వకాల్లో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -రౌతులపూడి

క్వారీ తవ్వకాల్లో జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. మరొక ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు ఇవి.. మల్లంపేట గ్రామ సమీపంలో తిరుపతమ్మ పేట వద్ద గల పెద్దగొడుపు కొండ ప్రాంతంలో శుక్రవారం క్వారీలో రాళ్ల తవ్వకాలు నిమిత్తం మల్లంపేట గ్రామస్తుడు గవిరెడ్డి నూకరాజు కూలి పనికి వెళ్లాడు. అయితే క్వారీ రాళ్లు తోస్తుండగా రాయి జారడంతో కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో అదే గ్రామానికి చెందిన రాయపు రెడ్డి భాస్కరరావు తో పాటు ఎస్ పైడిపల గ్రామానికి చెందిన గొంప శ్రీనుకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన ప్రాంతానికి కోటనందూరు ఎస్ఐ స్వామి నాయుడు చేరుకొని ప్రమాదనికి గల కారణాలు స్థానికులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం రౌతులపూడి ప్రభుత్వా సుపత్రిలో ఉన్న గవిరెడ్డి నూకరాజు మృతదేహాన్ని ఎస్ఐ పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రి తరలించారు. నూకరాజుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. గాయాలు పాలైన వారిని మెరుగైన వైద్య సేవలు నిమిత్తం కాకినాడ తరలించారు.


క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న సిఐ శివగణేష్

ఎంపిఎస్‌లో క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి -మండపేట

స్థానిక మండపేట పబ్లిక్ స్కూల్ లో వార్షిక క్రీడా పోటీలను సిఐ శివ గణేష్ శుక్రవారం ప్రారంభించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు నిర్వహించిన పెరేడ్ లో ఆయన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం క్రీడా జ్యోతి వెలిగించి పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలతో పాటు విద్యలోను రాణించాలన్నారు. క్రీడలు చదువునకు అదనపు అర్హత అన్నారు. క్రీడా పతా కాన్ని స్కూల్ కరస్పాండెంట్ వల్లూరి చిన్నారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి భవాని

ద్రాక్షారామంలో 'ఫ్యామిలీ డాక్టర్'

ప్రజాశక్తి -రామచంద్రపురం

ద్రాక్షారామ పంచా యతీ కార్యాలయము వద్ద శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఎంపిపి అంబటి భవాని ప్రారంభించారు. సర్పంచ్ కొత్తపల్లి అరుణ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో ఎంపిపి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలోని పేదలు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమానికి జెడ్‌పిటిసి సభ్యుడు మేర్నీడి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ పెన్నాడ బుచ్చిరాజు, డాక్టర్ ప్రశాంతి, 104 డాక్టర్ కె. రజిత, సిహెచ్ఒ బి.వీరవేణి, ఎంపిహెచ్ఒ గోవిందబాబు తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలతోనే ప్రమాదాల నివారణ

ప్రజాశక్తి - ఆలమూరు


మాట్లాడుతున్న డిఇ వర్మ

విద్యుత్ ఉద్యోగులు, వినియోగదారులు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించ వచ్చుననిరామచంద్రపురం డిఇ ధాట్ల శ్రీధర్ వర్మ అన్నారు. ఆలమూరు విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక టిటిడి కల్యాణమండపంలో విద్యుత్ సిబ్బందికి, భవన నిర్మాణ కార్మికులకు అవగాహన సదస్సు మండపేట ఎడిఇ జి.తిరుమలరావు, ఇంచార్జి ఎఇ వై.లక్ష్మిలతో కలసి వర్మ నిర్వహించారు. వారు మాట్లాడుతూ గృహాలకు వైరింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా ఎర్త్ ను ఉపయోగి ంచాలన్నారు. అలాగే విద్యుత్ లైన్లలో సమస్యలు తలెత్తినప్పుడు సత్వరమే విద్యుత్ అధికారులను సంప్రదించాలన్నారు. నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేయడం తోపాటు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ వి.సత్యనారాయణ, లైన్ మెన్లు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా నాయకుల పుట్టిన రోజు

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పలగుప్తం పంచాయతీ చీకట్లపాలెంకు చెందిన చీకట్ల అబ్బాయి 86 వ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఆయన స్వగృహం వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అబ్బాయి పాపాయమ్మ దంపతులు పుట్టినరోజు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలిశెట్టి హరిబాబు, అమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్, పిసిసి సభ్యురాలు, అయితాబత్తుల సుభాషిని, మాజీ ఎంపిపి జోగి అర్జునరావు కాంగ్రెస్ నాయకులు వంటెద్దు బాబి, దోనిపాటి విజయలక్ష్మి తదితరులు పాల్గొని అబ్బాయి పాపాయమ్మ దంపతులను సత్కరించారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు పుట్టినరోజు వేడుకలను శుక్రవారం భీమనపల్లిలో ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ ఇంటి వద్ద లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పుట్టినరోజు కేక్ ను రమణబాబు అభిమానులు ,పార్టీ కార్యకర్తలు మధ్య కట్ చేశారు.

హత్య కేసులో ఇద్దరికి జైలు, జరిమానా

ప్రజాశక్తి- కరప/కాకినాడ కార్పొరేషన్

హత్యా నేరం రుజువుకావడంతో ఇద్దరు నిందితులకు జీవితఖైదు, ఒక్కొక్కరికీ రూ.5వేల జరిమానా, అంతేకాకుండా నేరాన్ని కప్పిపుచ్చినందుకు గాను మరో 3 ఏళ్ల జైలు శిక్ష, రూ. 5000 జరిమానా విధిస్తూ శుక్రవారం 4 వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు తీర్పునిచ్చింది. ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. వివరాలు ఇవి.. కరప గ్రామం పేకేటి సూర్యనారాయణకు పేపకా యలపాలెంకు చెందిన నాగలక్ష్మితో 2019లో వివాహమైంది. అయితే ఆమెకు వివాహానికి ముందే యువకుడు కర్రి రాధాకృష్ణతో సంబంధం ఉంది. అయితే ఒక పథకం ప్రకారం పెనుగుదురు గ్రామం లేఅవుట్లో సూర్యనారాయణ హత్య చేసి పంట బోదులో నెట్టి వేయడంతో ఈ విషయాన్ని మృతిని భార్య పేకేటి నాగలక్ష్మి కప్పి పుచ్చి ప్రియుడు రాధాకృష్ణకు సహకరించింది. దీనిపై మృతుని అన్నయ్య అయిన పేకేటి సత్తిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ అప్పలరాజు ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. సిఐ పి.ఈశ్వరుడు ఈ కేసును దర్యాప్తు చేశారు. నిందితుపై జిల్లా నాలుగవ అదనపు సెషన్స్ కోర్టు లో సిఐ ఆకుల మురళీకృష్ణ చార్జిషీటు దాఖలు చేశారు. సాక్షాధారాలు పూర్తిగా రుజువు కావడంతో సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి వై.కమలాదేవి పైవిధంగా తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తరపున వాదించిన డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వై. ప్రశాంతి కుమారి తదితరులను జిల్లా ఎస్పీ ఎం.రవీంద్రబాబు అభినందించారు.

స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు నిరసనగా ర్యాలీ

ప్రజాశక్తి - సీతానగరం

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు నిరసనగా శుక్రవారం సీతానగరంలో సిపిఐఎంఎల్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పలివెల వీరబాబు ఆధ్వర్యంలో నల్లజెండాలతో ఈ ర్యాలీ జరిగింది. వీరబాబు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను విరమించుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.చిట్టిస్వామి, నాగరాజు, డి.పాపారావు, జి.అబ్బులు, రామకృష్ణ పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

విలసవిల్లి పంచాయితీ గోకనవిల్లి లో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.6.5లక్షల వ్యయంతో నిర్మించనున్న వాటర్ పైప్‌లైన్ నిర్మాణ పనులు, పంప్ హౌస్ నిర్మాణ పనులకు సర్పంచ్ సలాది ఊర్మిళ దేవి శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు సలాది సతీష్, గ్రామ పెద్దలు జంగా నాగమణి, ముషిని లింగేశ్వరావు, జంగా నాగేశ్వరావు బీర వెంకటరావు, పంచాయతీ కార్యదర్శి దాసరి కృష్ణాజి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ వి.ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ ఊర్మిళా

పలుచోట్ల ఉపాధి హామీ గ్రామ సభలు

ప్రజాశక్తి -యంత్రాంగం

ఉజిల్లాలో పలుచోట్ల ఉపాధి హామీ గ్రామసభలు శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో చేపట్టే పనులను వివరించారు.

కపిలేశ్వరపురం ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు వంద రోజులు పని కల్పించాలని గ్రామ సర్పంచ్ నాతి గవరయ్య అన్నారు. శుక్రవారం అద్దంకి వారిలంక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్అధ్యక్షతన జరిగిన ఉపాధి గ్రామ సభల్లో పాల్గొని మాట్లాడారు. ఫీల్డ్ అసిస్టెంట్ శీలం రమాదేవి 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామాల్లో చేపట్టవలసిన ప్రణాళిక నివేదికను గ్రామ సభల్లో వివరించి వాటిపై చర్చించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి సాకా శ్రీనివాస్, ఉప సర్పంచ్ గొల కోటి త్రిమూర్తులు, గ్రామ ప్రధాన కార్యదర్శి నాతి పట్టాభి, తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి** గ్రామాల్లో గుర్తించిన ఉపాధి హామీ పనులను సక్రమంగా నిర్వర్తించాలని సర్పంచ్ కుసుమ లిల్లీ మంగేష్కర్ అన్నారు. శుక్రవారం విలస గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉపాధి హామీ పథకం పై నిర్వహించిన గ్రామ సభలో ఆమె పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు 2023-24 సంవత్సరానికి సంబంధించి గ్రామాల్లో చేపట్టవలసిన ప్రణాళిక నివేదిక వివరించారు. కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ బి.ఆది శంకరం, ఉపాధి మేట్లు, పంచాయతి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. **రాజోలు** సోంపల్లి, కూనవరం,శివకోటి గ్రామాల్లో జరిగిన ఉపాధిహామీ పనులను పి.గన్నవరం క్లస్టర్ ఇంచార్జి ఎపిడి ఎండి.నాగ ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత పెంచాలని, ఉపాధి హామీ కూలీలు ఉదయం ఎనిమిది గంటలలోపు హాజరు అవ్వాలన్నారు.

పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి -అయినవిల్లి

అయినవిల్లి గ్రామ పెదపేట ఎంపిపి పాఠశాల్లో శుక్రవారం విద్యార్థులకు జలజీవన్ మిషన్, చేతుల పరిశుభ్రతపై కోనసీమ సేవ మండలి పి గన్నవరం డివిజన్ కోఆర్డినేటర్ బి.చందు, జి.సురేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రత, హ్యాండ్ వాష్ గురించి పలు అంశాలను వివరించారు. హెచ్‌ఎం బి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానికే ఎఎన్ఎమ్ టి.లీలా కామేశ్వరి, ఆశ వర్కర్ వై.ధనలక్ష్మి దేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రి విశ్వరూప్‌నకు ఘన స్వాగతం

ప్రజాశక్తి -అమలాపురం


మంత్రి విశ్వరూప్‌కు గజమాలతో సత్కారం

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూప్ శుక్రవారం జిల్లాకి విచ్చేసిన సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ముంబైలో హార్ట్ బైపాస్ సర్జరీ చేయించుకుని హైదరాబాదులో విశ్రాంతి తీసుకుంటున్న మంత్రి విశ్వరూప్ రెండు నెలల తరువాత సొంత నియోజకవర్గం అమలాపురం స్థానిక కాటన్ అతిథి గృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ పూలమాలతో ఘన స్వాగతం పలిపారు. **అయినవిల్లి** మంత్రి పినిపే విశ్వరూప్ సతీసమేతంగా శుక్రవారం అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. హార్ట్ సర్జరీ చేయించుకుని హైదరాబాదులో చికిత్స పొందుతూ పూర్తిగా కోలుకుని స్వగ్రామానికి చేరుకున్న సందర్భంగా అయినవిల్లి విగ్నేశ్వర స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆయన తెలిపారు. ముందుగా పి.గన్నవరం ఎంఎల్‌ఎ చిట్టిబాబు తదితరులు మంత్రికి ఘన స్వాగతం పలికారు